కృష్ణ సమర్పించు

పద్మాలయా పిక్చర్స్



పట్నవాసం

ఈస్ట్మన్ కలర్

నిర్మాత
జి. హనుమంతరావు

దర్శకత్వం
పి. చంద్రశేఖరరెడ్డి

శ్రీ ఫిలింస్

తారాగణం:

కృష్ణ, గిరిబాబు, సత్యనారాయణ, నాగభూషణం,
రాజబాబు, కాంతారావు, సాక్షిరంగారావు,
త్యాగరాజు, రమణమూర్తి, కాకరాల,
అల్లా జనార్ధనరావు

★

విజయనిర్మల, శ్రీప్రియ రమాప్రభ, కృష్ణకుమారి,
రాధాకుమారి, కె. విజయ, అనిత,
జయమాలిని

వెల : 85 పైసలు

"పట్నవాసం" కథాసంగ్రహం

గోపి ఒక చదువులేని పల్లెటూరి యువకుడు. చిన్నతనంలోనే తన చెల్లిని వరదల్లో పోగొట్టుకొని, తల్లితోపాటు రామనాథం యింట్లోవుంటూ పొలం చాకిరి చేస్తుంటాడు. ప్రక్కవూరి జాతరలో మల్లి అనే అమ్మాయితో అతనికి పరిచయం ఏర్పడుతుంది. ఆ ఇద్దరి మధ్య అన్నాచెల్లెళ్ళ బంధం పెరుగుతుంది.

రామనాథం పెత్తనం చేసే పొలాలకు వారసురాలు గీత. అమె చిన్న తనంలోనే తండ్రిని పోగొట్టుకుంది. దగ్గర బంధువులుగా చేరిన బలరాం, విశ్వనాథంలు కుట్రచేసి గీత తండ్రిని హతమార్చి, ఆ నేరం అమాయకు డైన గోపి తండ్రి మీద వేశారు. ఈ కారణంగా అతను యావజ్జీవ కారాగార శిక్షకు గురి అయ్యాడు. విశ్వనాథాన్ని తన గుప్పెట్లో పెట్టు కొని పెత్తనం చెలాయిస్తుంటాడు బలరాం.

పల్లెటూరి ప్రాంతం చూడాలని గీత తన స్నేహితురాండ్రతో వస్తుంది. అమెతోపాటు బలరాం కొడుకు వాసు కూడా వస్తాడు. ఆ సమయంలో గోపికి, గీతకి ఘర్షణ జరుగుతుంది. కల్లబొల్లి మాటలతో అమాయకు రాలైన మల్లిని వశపరుచుకుంటాడు వాసు.

క్రమంగా గోపికి అతని మంచితనమే శత్రువవుతుంది. రామనాథం కోపానికి కారణం అవుతుంది. ఆ సందర్భంలో గోపితల్లి చనిపోతుంది. నీడలేని గోపికి దిక్కులేని మల్లి తోడవుతుంది. మల్లి జీవితాన్ని నాశనం చేసిన వాసు జాడ తెలుసుకోవడం కోసం, గోపి పట్నం బయలుదేరతాడు మల్లితో సహా. దారిలో యిద్దరిదీ చెరో దారి అవుతుంది.

అనుకోకుండా గోపి, గీతలు బస్తీలో కలుసుకుంటారు. తత్ఫలితంగా గోపి మంచితనాన్ని గీత గుర్తిస్తుంది. జమిందారీ భవంతిలో గోపికి చోటు దొరుకుతుంది.

ఆ స్త్రీచేరిన మల్లి తిరిగి వాసుచేత మోసగించబడుతుంది. బిడ్డను కంటుంది. కాయకష్టం చేస్తూ తన బిడ్డను పోషించుకుంటుంది. అనుకోని విధంగా కాలం కలిసిరాగా, మల్లి సినిమానటి అవుతుంది.


గీత గోపికి చదువునేర్పి సంస్కార వంతుణ్ణి చేస్తుంది. క్రమంగా గోపి ఆమె ప్రేమాభిమానాలను చూరగొంటాడు. గీత గోపీల ప్రణయాన్ని పసిగట్టిన బలరాం, విశ్వనాధంలు కుయుక్తితో ఒక పన్నాగం పన్నుతారు. గీత దృష్టిలో గోపీని హంతకునిగా చిత్రించి జైలుపాలు చేస్తారు.

* ఒకే జైలులోవున్న గోపీ, రామయ్యలు, తండ్రీ కొడుకులుగా తెల్సుకుంటారా ?

* ఎప్పుడో దూరమైన చెల్లిని గోపి తిరిగి కల్సుకుంటాడా?

* బలరాం, విశ్వనాథాల పన్నాగడకు పరిష్కారం వుంటుందా ?

వివరాలు వెండితెరపై చూసి ఆనందించండి.



పాట నెం. 1

రచన : కొసరాజు   పాడినవారు ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం
రమణ మరియు కోరస్

పల్లవి :

అతను : కొండమీద వెలసిన సాంబయ్యా
కోటి కోటి దండాలు నీకయ్యా

ఆమె : కొంగు బంగారము నీవయ్యా
మా కొంగు బంగారం నీవయ్యా

కోరస్ : ఆదుకోవయ్యా ; చేదుకోవయ్యా

చరణం 1

అతను : కోటి ప్రభ కట్టుకొని వచ్చాము.
కో కొల్లగా కానుకలు తెచ్చాము.

కోరస్ : కో కొల్లగా కానుకలు తెచ్చాము.

అతను : శంఖాలు ఊదుకుంటు - సంబరాలు చేసుకుంటు

మగ కోరస్ : హరోంహర హరోంహర
హరోం హర - హరోంహర

అతను : శంఖాలు ఊదుకుంటు - సంబరాలు చేసుకుంటు

ఆమె : కోర్కెతీర మెట్లన్నీ ఎక్కేమూ - నీ గుడి చుట్టూ తిరిగి నీకు మొక్కేము.

కోరస్ : ఆదుకోవయ్యా ; చేరుకోవయ్యా.

చరణం 11

అతను : నెలమూడు వానలు కురవాలి
నిలువెత్తునా పైరు పెరగాలి

కోరస్ : నిలువెత్తునా పైరు పెరగాలి

ఆమె : బంగారు పంటలు పండాలి
పిల్ల జెల్లా చల్లగుండాలి

కోరస్ : ఆఁ........

అతను : మము బ్రోవ భారమా
మాపాలి దైవమా

కోరస్ : మము బ్రోవ భారమా - మా పాలి దైవమా

అతను : శంభో మహదేవ సాంబసదాశివ

కోరస్ : శరభ - శరభ.
అశ్శరభ - అశ్శరభ

చరణం 111

అతను : బసవన్న ఖంగున అంకెలు వేస్తున్నాడు
పరవళ్ళు తొక్కి పరుగులు తీస్తున్నాడు.

ఆమె : వీరగంథం పూసుకుంటూ
వీరంగం వేసుకుంటు

అతను : వీరగంథం పూసుకుంటు - వీరంగం వేసుకుంటు.

ఆమె : నారసాలు చెక్కుకుంటు - పేరు పేరు పిల్చుకుంటు

కోరస్ : అగ్గగ్గగ్గా - అద్దద్దద్ద
అగ్గగ్గగ్గా - అజ్జజ్జజ్జ
అశ్చరభ - అశ్చరభ

అతడు : శివమెత్తి జేజేలు కొట్టేమయ్యా

అంతా : శివమెత్తి జేజేలు కొట్టేమయ్యా
శివరాత్రి జాగారం చేసేమయ్యా
సాంబ సదాశివ మహదేవ
శంభో శంకర మహదేవ

అతను : ఆఁ....ఆఁ....

పాట నెం. 2

రచన : జాలాది　　　　　　　　　　పాడినవారు : ఎస్. పి. బాల సుబ్రహ్మణ్యం

సాకి : సింగారు, బంగారు, రంగేళి బొమ్మా
నల్లేరు, పల్లేరు, జిల్లేడు కొమ్మా
చక్కనమ్మా, చెక్కబొమ్మ, చిలకమ్మా

పల్లవి : వుల్లా పల్టీ కొట్టింది పొన్నంగి పిట్టా
శాస్త్రీ బోల్తా కొట్టింది పాలపిట్టా
కారుమీద కుర్ర కారొచ్చింది
దారిలోనే సోకు పారేసుకుంది
తస్సాదియ్యా, అరె మస్సాళయ్యో — ॥వుల్లా॥

చరణం 1 : పట్ట పగలే చుక్కలు పొడిచీ—పట్నమిడిసీ పల్లెకు వస్తే
తూరుపింటి కుర్రగాడూ- పడమటింట పడకేస్తే
ఆ సందె పొద్దుల్లో సత్తె బావలా
ఆ రంగు ఛాయల్లో- గొల్ల బామలా
అందమంతా పందెమేసెరో- నా సావిరంగ
గింగిరాల గింజుకు లాడెరో- నా సావిరంగా ॥వుల్లా॥

చరణం 11 : నీకు గోటూ నీకచూసీ- ఏటిగాలీ ఈలేస్తే
చాటు మాటున సొగసు చూసీ- పైరగాలీ చిటికేస్తే
మరుమల్లీ, చేమంతీ-- సరసమాడెరో
మా పల్లె, రేపల్లె -- చిందులేసెరో
కులుకంతా ఒలికి పోయెరో-- నా సావిరంగా
తళుకంతా తైతక్కలాడెరో-- నా సావిరంగా ॥వుల్లా॥

పాట నెం. 3

రచన : జాలాది   పాడినది : ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం

సాకి : నవుతారు ననుచూసి ఈ నగరవోళ్ళు
రువుతాయి సొగసంత యీ గిన్నెకోళ్ళు,

పల్లవి : చేసేది పట్టణవాసం - మేసేది పల్లెలగ్రాసం
పట్టపగలు దీపాలా. ఈ పట్నవాసం
చీకట్లో చిందులా - ఈ పట్నవాసం
కావమ్మో. కైకమ్మో, కాంతమ్మో, కాకమ్మో ॥చేసేది॥

చరణం1 : రబ్బరుబొమ్మగ ఎగిరే పిల్ల వాళ్ళగుపిస్తేనే సోకా
జడపొడుగుంటే తప్పొచ్చిందా-డిప్పల క్రాపే గొప్పా
రంబకాడ చెలికత్తైనా - మేనకమ్మ మేనత్తవా
ఆ పైయ్యోళ్ళొస్తని పారేస్తే - సిగ్గక్కడ వొదిలొచ్చావా
కావమ్మో, కైకమ్మో, కాంతమ్మో, కాకమ్మో ॥చేసేది॥

చరణం 2: పరపతి కోసం యెలిశాడా-ఆ దేవుడు తిరపతిలో
మోసంకోసం చేశాడా-ఈ మనిషిని పట్టణవాసంలో
ఏడుకొండల వాడైనా-ఆ దేవుడు పదుగురికోసం
ఏకంతస్థుల వాడైనా-ఈ మనిషే నలుగురికోసం
కామయ్యో, కనకయ్యో, కాంతమ్మో, కనకమ్మో! ॥చేసేది॥

పాట నెం. 4

రచన : రాజశ్రీ   పాడినవారు : ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం, వాణీజయరాం.

పల్లవి :
ఆమె : కావాలీ
అతడు : ఏం కావాలీ
ఆమె : కన్ను ఎంత సొగసరి అయినా
రెప్పతోడు కావాలీ

అతడు : కన్నె ఎంత గడసరి దయినా
తగినజోడు కావాలి
ఆమె : అని నువ్వే కావాలి
నువ్వే నేనై పోవాలి ॥కావా॥

చరణం :

ఆమె : నింగి సొగసును చూడాలంటే
నీలిమబ్బు కావాలి
వలపు విలువ తెలియాలంటే
వలపి వయసు కావాలి
అతడు : మనసు మురిసి పాడాలంటే
కనులు కనులు కలవాలి
కోటి కలలు తీరాలి ॥అది నువ్వే॥

చరణం :

అతడు : తీగ ఎదిగి సాగాలంటే
చెట్టుతోడు కావాలి
పూలహొయలు చూడాలంటే
గాలితోడు కావాలి
ఆమె : నిండుప్రేమ పండాలంటే
గుండెచాటు కావాలి
కోటికలలు తీరాలి ॥అది నువ్వే॥

పాట నెం. 5

రచన : రాజశ్రీ పాడినవారు : ఎస్. పి. బాల సుబ్రహ్మణ్యం

సాకీ : బద్రాద్రి రామన్న పంపగా వొచ్చాను.
సిమ్మాద్దిరప్పన్న సెప్పగా వచ్చాను
తిరపతి వెంకన్న సలవతో వొచ్చాను
సీసైలమల్లన్న సిటీకేస్తే వొచ్చాను--కుర్--కొండదేవరా-

పల్లవి: ఆడిందే ఆట--నే
పాడిందే పాట
చూడు ఈ పూట
నా ఊరే పాపికొండ
నా పేరే గండర గండ ॥ఆడిందే॥

చరణం 1: పాగా ఏశావు ఈ కోటలో
బాగా దోశావు పేరాశతో
ఇక్కడ నేను ఏస్తా దేరా
పగలూ రేయీ కాస్తా పారా
పక్కలోన బల్లెంలా వుంటాను
నే పసిగడితే నీ అంతు చూస్తాను ॥నా ఊరే॥

చరణం 11: కూటికి లేక ఈ గూటిలో
వొచ్చి చేరావు ఆ రోజుల్లో
అన్నం తిన్న ఇంటిలోనే
కన్నంవేసి కాజేశావు
నీడ లాగ నీ వెంట వుంటాను
కళ్ళు మూశావో నీ కలలో కొస్తాను ॥నా ఊరే॥

చరణం 111: తాజా రోజాను పొందాలని
కలిమీ నీ సొంతం కావాలని
గాలి మేడలూ కడుతున్నావు
కూలిపోతే చిత్తవుతావు
డీ- కొడతా ఓ రబ్బ చూసుకో
దమ్ముంటే నా దెబ్బ కాసుకో ॥నా ఊరే॥

సాంకేతిక నిపుణులు

సమర్పణ	:	కృష్ణ
కథ, మాటలు	:	రాజశ్రీ
పాటలు	:	కొసరాజు, రాజశ్రీ, జాలాది
పాడినవారు	:	యస్. పి. బాలసుబ్రహ్మణ్యం, వాణీ జయరాం
సంగీతం	:	జె. వి. రాఘవులు
కళ	:	కె. రామలింగేశ్వరరావు
మేకప్ ఛీఫ్	:	సి. మాధవరావు
కాస్ట్యూమ్స్	:	వి. యస్. గాంధీ
స్టంట్స్	:	రాఘవులు
ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్	:	జి. సత్యరాజు
ప్రొడక్షన్ అవుట్‌డోర్	:	ఏ. రామమోహనరావు (రాంబాబు)
స్టిల్స్	:	ఎం. సత్యం (జైహింద్ స్టూడియో)
పబ్లిసిటీ ఇన్‌_చార్జి	:	మోహన్‌కుమార్
పబ్లిసిటీ డిజైన్స్	:	ఈశ్వర్
స్టూడియో	:	వాహిని
అవుట్‌డోర్ యూనిట్	:	శారదా ఎంటర్‌ప్రైజెస్
సాంగ్స్‌రికార్డింగ్&రీ_రికార్డింగ్	:	ఏ. ఆర్. స్వామినాథన్ (విజయా గార్డెన్స్)
ఆఫీస్ మేనేజర్స్	:	డి. యస్. ప్రసాద్, మోహనరంగడు
సహకార దర్శకులు	:	మన్నె రాధాకృష్ణ, ఎం. కృష్ణమోహన రెడ్డి, బి. శ్రీనివాస్
లేబరేటరీ	:	ప్రసాద్ కలర్ లేబరేటరీ
సౌండ్ ఎడిటర్	:	వి. జగదీష్
ఎడిటర్	:	కోటగిరి గోపాలరావు
డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ	:	పుష్పాల గోపీకృష్ణ, S. I. C. A.

నిర్మాత : దర్శకత్వం :

జి. హనుమంతరావు ★ పి. చంద్రశేఖరరెడ్డి



కృష్ణ సమర్పించు
పద్మాలయా పిక్చర్స్
పట్నవాసం
ఈస్ట్‌మన్ కలర్
నిర్మాత
పి. హనుమంతరావు
దర్శకత్వం
పి. చంద్రశేఖరరెడ్డి
శ్రీ ఫిలింస్